# డాక్టర్ మద్దెలకు అభినందన సత్కారం

శామ్, మార్చి27(కెరటం ప్రతినిధి)

కవిగా, రచయితగా, గాయకుడిగా, సమాజ సేవకుడిగా, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్‌గా గత 30 సంవత్సరాలుగా నిత్యం కళాకారులను ప్రోత్సహిస్తూ అటు సామాజిక సేవ లోను అభాగ్యులను అన్నార్తులను, అనాధలను ఆదుకుంటూ అన్ని రంగాలలోనూ సామాజిక సేవే తన చిరునామాగా జీవనం సాగిస్తూ ఎందరికో మార్గదర్శకుడిగా నిలుస్తున్న ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మన తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణ మని అనురాధ పాడ్వాల్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి ఉద్ఘాటించారు. హైదరాబాదు లోని రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక





శాఖ శృతిలయ ఆర్ట్స్ అకాడమీ సిల్వెల్ కార్పొరేషన్, తిరుమల బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన సుప్రసిద్ధ జాతీయ గాయని మణి అనురాధ పాడ్వాల్ ప్రత్యేక సంగీత విభావరిలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్‌ను పూల బొకే అందించి శాలువా కప్పి ప్రత్యేక మేమెంటో బహుకరించి ఘనంగా అభినం దించి సత్కరించారు. అనంతరం మధుర గాయని అనురాధ పాడ్వాల్ తన గానామృతంలో శ్రోతలను మైమరిపించి పరవశింపజేశారు. ఈ కార్యక్రమానికి తిరుమల బ్యాంక్ చైర్మన్ చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా సుమధుర వ్యాఖ్యాత తులసీరామ్ వ్యాఖ్యతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అనురాధ పడ్వాల్, పోచారం శ్రీనివాసరెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆచార్య డాక్టర్ మద్దెల శివకు మార్‌తో పాటు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, సరస్వతీపుత్రులు దైవజ్ఞ శర్మ, సిల్వల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు, తిరుమల బ్యాంక్ చైర్మన్‌చంద్రశేఖర్, సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్ అందెల ఆనందరావు, కళా పత్రిక అధినేత మమ్మద్ రఫీ, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ అధినేత గాన కోకిల ఆమని, ఆదర్శ ఫౌండేషన్ చైర్మన్ సేవా తత్పరులు కుసుమ భోగరాజు, గాయ కులు సుభాష్, రాజన్, వ్యాఖ్యాత తులసి రామ్‌లు పాల్గొన్నారు.

## హత్య కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష

శామ్, మార్చి27(కెరటం ప్రతినిధి)

హత్య కేసులో మణుగూరు మండలం శివలింగాపురం గ్రామానికి చెందిన కుంజాల లక్ష్మణ్‌కు ఐదు సంవత్సరాల కఠినకార శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపూలేటి చంద్రశేఖర ప్రసాద్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా.. శివలింగాపురంనకు చెందిన కున్జా లక్ష్మణ్ చంద్రుగొండ మండలం, బెండాలపాడు గ్రామంలో బంధువుల అమ్మాయి వివాహానికి 2018-5-05న హాజరయ్యారు. కుంజా లక్ష్మణ్, మడకం జయరాజు సాయంత్రం ఏడు గంటలకు మద్యం సేవించి కుంజా సోమమ్మ(65) ఇంటి దగ్గరికి వెళ్తూ మడకం జయరాజుని గొడవపడి కొట్టుచుండగా, బెండాలపాటు కుంజా సోమమ్మ వారిని విడదీయగా నన్ను కొట్టకుండా ఆపుతావా అని లక్ష్మణ్ తన పక్కనే ఉన్న బడితే తీసుకుని సోమమ్మ చాతిపై, కడుపుపై బలంగా కొట్టగా, వంశీ, స్వాతి కలిసి చంద్రుగొండ గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కొరకు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళి చూపించగా అప్పటికే చనిపోయినదని డాక్టర్ తెలిపారని, చంద్రుగొండ పోలీస్ వారికి 2018-05-06న కుస్జ వంశి ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై కే.ప్రసాద్ కేసు నమోదు చేసుకున్నాడు. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 17 మంది సాక్షుల విచారణ అనంతరము కుంజా లక్ష్మణ్‌పై నేరము రుజువు అయినదని కోర్టు భావించి ఐదు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయల జరిమానా, జరిమానా చెల్లించనీచో మరో నెల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ ఏన్ వీరబాబు చంద్రుగొండ(కోర్టు) హేచ్.సీ రవి లు సహకరించారు.





## జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుకు అందుబాటులో

# మంచి వనరులు

- టీఎస్ ఐపాస్ ద్వారా 13 దరఖాస్తులకు ఆమోదం
- పరిశ్రమలు ఏర్పాటు వల్ల 74 మందికి ఉపాధి
- ఆసక్తి ఉన్న యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఐడిఓసిలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం

శామ్, మార్చి27(కెరటం ప్రతినిధి)

టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమలు ఏర్పాటుకు వచ్చిన 15 దరఖాస్తుల్లో 13 దరఖాస్తులకు ఆమోదం తెలిపినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సోమ వారం ఐడిఓసి కార్యాలయంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఇండస్ట్రీయల్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21.12.2022 నుండి 25.3.2023 వరకు పరిశ్ర మలు ఏర్పాటుకు 15 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. విద్యుత్ శాఖ అనుమతి కొరకు ఒకటి, ఫ్యాక్టరీస్ శాఖ ఒక దరఖాస్తు తిరస్కరించినట్లు చెప్పారు. తిరస్కరించిన దరఖాస్తు దారులకు కారణాలను తెలియచేసి తిరిగి మళ్ళీ దరఖాస్తు చేయు విదంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. 8 యూనిట్లు ఏర్పాటుకు 15 దరఖాస్తులు వచ్చాయని, అనుమతులు మంజూరు చేసిన యూనిట్లు విలువ 3 కోట్ల వరకు ఉంటుందని చెప్పారు. ఈ పరిశ్రమలు ఏర్పాటు వల్ల 74 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. టిఎస్పీ ద్వారా 29 మంది ఎస్టీలకు 11.47 కోట్లు, ఎస్సిపి ద్వారా ఇద్దరికి 8.30 లక్షల రూపాయలు సబ్సీడీ మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మన జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుకు మంచి వనరులున్నాయని చెప్పారు. పరిశ్ర మలు ఏర్పాటుకు ఆసక్తి ఉన్న యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సీతారాం, టిఎస్ఐ ఐసి జోనల్ మేనేజర్ పవన్ కుమార్, విద్యుత్తు శాఖ ఎస్ ఈ రమేష్, ఎల్డీయం రామిరెడ్డి, ఆర్టిఓ వేణు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి సంజీవరావు, భూగర్భ జలశాఖ ఎడి బాలు, ఐటిడిఎ ఎస్వో సురేష్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నితిన్ కుమార్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి సత్యనారాయణ, కౌలుష్య నియంత్రణ మండలి ఈఈ వెంకటేశ్వర్లు, పరిశ్రమల విస్తరణ అధికారి పృధ్వి తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన నూతన క్వార్టర్ల నిర్మాణ పనులు

**పరిశీలించిన కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్**

శామ్, మార్చి27(కెరటం ప్రతినిధి)

సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ మైదానం ప్రక్కన నిర్మిస్తున్న నూతన క్వార్టర్స్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణం చేపట్టనున్న ప్రాంతంలో ఉన్నటువంటి జామాయిల్ తోటను చదును చేస్తున్నారు. ఏరియాలో మొత్తం 352 క్వార్టర్లు, సత్తుపల్లిలో 82 నిర్మాణానికి యాజమాన్యం అనుమతి తెలిపింది. ఇందులో ప్రొఫెసర్ జయశంకర్ మైదానం దగ్గర ఉన్నటువంటి జామాయిల్ తోట నందు సుమారు 13 ఎకరాలలో 210 ఎండి క్వార్టర్స్ నిర్మించే విధంగా, ఎంసీలు, సి టైప్ క్వార్టర్స్ 4 ఇంక్లైన్, రెస్క్యూ స్టేషన్ వద్ద కట్టడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. పనులు జరుగుతున్న ప్రదేశాన్ని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ రజాక్ సందర్శించారు. ఆయన వెంట పివికే ఫైవ్ ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ చిలకరాజయ్య, మోహన్ రెడ్డి, ప్రసాద్, నరసయ్య, నాగభూషణం, రమేష్ తదితరులు ఉన్నారు.



## రేపు గట్టుమల్లలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**బి.ఆర్.ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు**

శామ్, మార్చి27(కెరటం ప్రతినిధి)

ఈ నెల 29వ తారీకు బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్లలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని బి.ఆర్.ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ఆదివారం వివిధ గ్రామపంచాయతీలో చింతకుంట, లక్ష్మీ పురం గ్రామపంచాయతీ, బంగారు చిలక, భుజ్జలగూడెం, పునుకుడు చెలుక, మైలవరం, గట్టు మల్లలలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేయడం కోసం సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమా నికి బిఆర్ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసుల వెంకట్, ఆత్మకమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, బరపాటి ప్రసాద్, బొరపాటి పట్టాభి, తుంపిరి ప్రసాద్, సర్పంచులు బుర్ర శంకర్, వసంతరావు, బక్కయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వజ్రా రాజు, టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుప్రసిద్ధ నాట్యచార్యులు స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నటరాజ రామకృష్ణ శత జయంతి

హైదరాబాద్, మార్చి27(కెరటం ప్రతినిధి)

ఆంధ్రనాట్యం, పేరిణి శివతాండవం ప్రాచీన నృత్య సంప్రదాయాలకు నిలయం, గొప్ప కళారూపాలను పునరుద్ధరించడానికి పద్మా మోహన్ దెందు లూరిచే స్థాపించబడిన - స్వరనర్తన అకాడమీ, నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పద్మామోహన్ దెందు లూరిచే ఆంధ్రనాట్య నృత్య ప్రదర్శనలను నిర్వహించడం ద్వారా ఆంధ్రనాట్యం, పేరిణి శివతాండవం పునఃసృష్టికర్త దివంగత సుప్రసిద్ధ నాట్యాచార్యులు డాక్టర్ నటరాజ రామకృష్ణ శత జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నది. అభినవ సత్యభామగా ప్రసిద్ది చెందిన శ్రీ కళా కృష్ణ మార్గదర్శకత్వం, నృత్య దర్శకత్వంలో స్వరనర్తన వారు ఇటీవల నిర్వహించిన ఆంధ్రనాట్య నృత్య పోటీలలో బహుమతి పొందిన యువ ఆంధ్రనాట్య నృత్యకారుల బృందం, ప్రదర్శించిన నృత్య రూపకం ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా నేషనల్ మెడికల్ కమిషన్ సభ్యుడు, డాక్టర్ సంతోష్ క్రాలేటి, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మాజీ సభ్యుడు, శ్రీ కాలబ్రహ్మ శిరోమణి వంశీ రామరాజు, చిత్రసీమకు చెందిన శ్రీ మీర్ వంటి ప్రముఖులు హాజరైనారు. మాజీ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, నళిని మోహన్ దెందులూరి,ఐఎఫ్ఎస్, కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.